# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శనివారం, 30 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 115 పేజీలు 08 వెల : 6/-




డబ్బు పట్టు..

రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు.. అవినీతి నిలయాలు.

భూ పత్రాలు లేకున్నా మున్సిపల్, గ్రామ పంచాయతీల ఇంటి నెంబర్లతో ముమ్మరంగా రిజిస్ట్రేషన్‌లు

హెచ్ఎండిఏ, మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన నామమాత్రం ?

ఐజి మేమ నెంబర్ జి1/10091/2024 తేది.30-04-2024 ద్వారా సమాచారం కోరుతున్న స్పందించని సబ్ రిజిస్ట్రార్లు

భోగస్ ఎల్ఆర్ఎస్ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్లు

రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల ఆదాయం నష్టం?

# రిజిస్ట్రేషన్ కొట్టు?

టైమ్స్ అఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్

ప్రభుత్వ భూములను రక్షించాల్సిన సబ్ రిజిస్ట్రార్లు, రెండు దశాబ్దాల క్రితం ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థను రద్దు చేసినప్పటికీ నేటికి వారి కనుసన్నల్లో సబ్ రిజిస్ట్రార్లు కీలు బొమ్మలుగా మారడంతో ప్రభుత్వ ఆదాయం కొల్ల గొట్ట బడుతుంది. ఈ నేపథ్యంలో 2021లో బిఆ ర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కలిగి ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాలను పునర్వ్యవ స్థీకరించింది. అంతేగాక ఆర్ఓ ఆర్ చట్టాన్ని సవరిస్తూ ధరణి వ్యవస్థను రూపకల్పన చేస్తూ చట్టాన్ని ప్రవేశపెట్టింది. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ లను సబ్ రిజిస్టర్లనుండి మినహాయిస్తూ తహసిల్దార్లను గ్రేడ్ 2 సబ్ రిజిస్ట్రార్లుగా నియమిస్తూ నాటి ప్రభుత్వం ఉత్తర్వు లను జారీ చేసింది. వ్యవసాయేతర ప్లాట్ల రిజిస్ట్రేషన్లతో పాటు మరెన్నో రకాల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల తెలంగాణ రాష్ట్రంలో కలిగి ఉన్న 141 సబ్ రిజిస్ట్రార్లకు అప్పగింస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్లో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ భూమ్ కొనసాగుతున్న తరుణాన మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లింది. ఆ తరణాన రియల్ ఎస్టేట్ చేసే వ్యాపారస్తులు పట్టా భూములతో పాటు చెరువులు, కుంట లు, నాలాలు, శిఖం భూములు, చెరువుల ఎఫ్‌టి ఎల్, బఫర్ జోన్ భూములతో పాటు అసైన్డ్, సీలింగ్ పట్టా భూములలో వెం చర్లు చేస్తూ డిటిసిపి, హెచ్ ఎండిఏ ఇతరే తర ప్రభుత్వ సంస్థల అనుమతులు లేకుండా గ్రామ గ్రామా న లేఔట్లు చేసి, క్రయ విక్రయాలు నిర్వహించి కోట్లకు పడిగెత్తారు. కొందరు నిజాయితీపరులైన రియాల్టర్లు హెచ్ఎ ండిఏ, మున్సిపల్ చట్టాల కనుగుణంగా అనుమతులు పొంది చేసిన వెంచర్లు 10 నుండి 20 శాతానికి రాష్ట్ర వ్యాప్తంగా దాటవాని లెక్కపెట్టకోవచ్చని పరిశీలకు భావిస్తు న్నారు. ఈ క్రమంలో అనధికారిక వెంచర్ల లో చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్ లను రెగ్యులరైజేశన్ కోసం ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ స్కీంను ప్రవేశ పెట్టింది. 26 ఆగస్టు 2020 నాటికి కలిగి ఉన్న మార్కెట్ వ్యాల్యూ, ప్లాట్ వాల్యూ విలువలో 14% పో రేట్, ఓపెన్ స్పేస్ అండ్ రిజిస్టర్ ప్లాట్ల చార్జీలను వసూలు చేస్తూ రిజిస్ట్రేషన్లకు నాటి ప్రభుత్వం విధి విధానాలను రూపకల్పన చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక రివర్లలో, నాలాలో చెరువులు, కుంటల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ భూములు, శిఖం భూములు, మాస్టర్ ప్లాన్ లలో కలిగి ఉన్న ప్రభుత్వ భూములలో రియాల్టర్లు చేసిన ప్లాట్లను ఎల్ఆర్ఎస్ నుండి మినహాయిస్తూ చేస ఆదేశాలు జారీ చేసి ఉండెను. కొందరు థియేటర్లో ప్లాట్ ఓనర్స్ లు కల్8సి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో కేసులు వేయడంతో ఎల్ఆర్ఎస్,బిఆర్ఎస్ స్కీంలో దరఖాస్తు చేసుకున్న వారి ఆర్జీలు ప్రభుత్వం వద్దనే నిలిచిపోయి ఉ ండెను. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఉన్న ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ స్కీంను సవరిస్తూ నూతన ల్యాండ్ రెగ్యులరైజేషన్ నిబంధనలలో మార్పులు చేర్పులుచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 135/2024 ధ్వార జారీ చేసింది. అంతేగాక 2015 లో రూపొందించిన నాటి ఎల్ ఆర్ ఎస్, బిఆర్ఎస్ ప్లాన్లలోని నాలుగు స్లాబ్ లను ఏడు స్లాబులుగా సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో తెలంగాణ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందని భావించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిటిసిపి,

మిగతా 7లో..

ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేదలకు

# తొలి ప్రాధాన్యం..

గృహ నిర్మాణ శాఖ బలోపేతం

లబ్దిదారులు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. వికలాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశు ధ్య కార్మికులు ఇలా ప్రాధాన్యతా క్రమం ఎంచుకోవాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిసు ్తన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతోపాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దన్నారు. అదే సమయంలో శాఖాపరంగా ఎటువంటి

మిగతా 7లో..

# ఇంటర్నల్ మార్కులు యథాతథం

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు..
- పరీక్షలపై ప్రభుత్వ నిర్ణయం
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులను రద్దు చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వచ్చే ఏడాదికి వాయిదా వేసింది. రద్దు నిర్ణయాన్ని ఈ ఏడాది అమలు చేయడం లేదని, వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి దీనిని అమలు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో 80ని మార్కులు, ఇంటర్నల్ అసెసమెంట్‌కు 20ని మార్కులను కేటాయిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇంటర్నల్ మార్కులను రద్దు చేస్తున్నట్లు, ఇకపై కేవలం వార్షిక పరీక్షలల్లో వచ్చే మార్కుల ఆధారంగానే గ్రేడింగ్ ఇస్తామని ప్రభుత్వంగురువారం ప్రకటించింది. ఈ విద్యా సంవత్సరం (2024-25) నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కూడా తెలిపింది. కానీ, వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థులు ఇప్పటికే 80ని మార్కుల విధానం ప్రకారం సిద్ధమవుతుండడం, దాదాపుగా సిలబస్ పూర్తయి.. పరీక్షలకు ప్రిపరేషన్ మొదలు పెట్టిన నేపథ్యంలో ఇంటర్నల్ మార్కుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కొత్త నిర్ణయాన్ని అమలు చేస్తే.. విద్యార్థులు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం కావడం కూడా ఇందుకు కారణమైనట్లు సమాచారం.

# లగచర్ల భూసేకరణ రద్దు

- నోటిఫికేషన్ ఉపసంహరించుకున్న ప్రభుత్వం
- ఇండిస్టియల్ కారిడార్ పేరుతో మరో ప్రయత్నం
- టెక్స్‌టైల్ కంపెనీలపై సర్కారు దృష్టి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా లగచర్ల ఫార్మా కంపెనీల భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దుచేసింది. నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. లగచర్లలోని 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాలను సేకరించాలని గతంలో సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. గత ఆగస్టు 1న ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం రైతుల ఆందోళనల నేపథ్యంలో వెనక్కి తీసుకుంది. ఔషధ పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిర్వహించతలపెట్టిన గ్రామసభ గందరగోళమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. భూసేకరణకు వ్యతిరేకంగా స్థానిక రైతులు గత కొంతకాలంగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ

మిగతా 7లో..

## గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం చేశాం..



2లో..

# కేసీఆర్ కాలిగోటికి రేవంత్ సరిపోడు

- కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచుదాం
- తెలంగాణలో ఏ వర్గమూ సంతోషంగా లేదు
- ఈపాటి పాలనకు విజయోత్సవాలు ఎందుకు?
- కేసీఆర్ త్యాగాల్ని నేటి తరానికి చెప్పాలి: కేటీఆర్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'దీక్షా దివసను, కేసీఆర్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరోసారి కదనరంగంలోకి దిగు దాం. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచు దాం'.. అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీ రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీలో, పార్ల మెంటులో, ప్రతి వేదికపైనా తెలంగాణ పక్షా న గొంతు విప్పుతూనే

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
30-11-2024
2

## జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ లో జిల్లా ఖ్యాతిని చాటడం హర్షణీయం







### స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్దయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విజన్ ఏంపవర్మెంట్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని నలుదిశల చాటి చెప్పడం ఎంతో సంతోషంగా వుందని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులైనప్పటికీ ప్రతి విద్యార్థిని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ స్థాయిలో విజన్ ఏంపవర్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ తమ పాఠశాలకు చెందిన ఆస్మా అనే అంధ విద్యార్థిని జాతీయ స్థాయిలో విత్తనాలు మొలకెత్తడం అనే అంశంపై ప్రదర్శించి, క్లుప్తంగా వివరించి అవార్డులు కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలలో నుంచి ఆస్మా తన నైపుణ్యాన్ని ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర భాషల్లో విద్యార్థులతో సైతం పోటీపడి గెలుపొందడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. అదేవిధంగా నవంబర్ మాసంలో జరిగిన జిల్లా స్థాయి మానసిక దివ్యాంగుల క్రీడా పోటీల్లో సైతం భవిత, సాయి జాహ్నవి, అక్షయ చెస్, షాట్ పుట్, రన్నింగ్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అన్నారు. మానసిక దివ్యాంగులు అని చిన్న చూపు చూడకుండా జిల్లా పాలన యంత్రాంగం, జిల్లా సంక్షేమ అధికారులు ప్రతి ఒక్కరి సహకారంతో విద్యార్థుల నైపుణ్యాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు రావడానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లిదండ్రులకు సైతం తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థులకు స్నేహ సొసైటీ తరపున నగదుకు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం చేశాం..

### అరెస్ట్ అయిన పోలీస్ స్టేషన్ లోనే లాంచనంగా గౌరవ వందనం స్వీకరించాం


### ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు జీతాలు ఆపితే వారికి సహకరించాను

### వేముల సురేందర్ రెడ్డితో కలిసి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాను

### పట్టువదలని గట్టి మనిషి ఎవరైనా ఉన్నారంటే అది కెసిఆర్ మాత్రమే

### దీక్ష దివాస్ కార్యక్రమంలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం గల్లి నుంచి ఢిల్లీ దాకా అలుపెరుగని ఉద్యమం చేశామని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు గణేష్ బిగాల మాట్లాడుతూ.. కెసిఆర్ ఇచ్చిన మాట కొరకు నిజామాబాద్ జిల్లాలోని ధర్నా చౌక్ లో వంట వార్పు, నిరాహార దీక్ష రైల్ రోకో, తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ ఉద్యమంలో అడ్వకేట్లు సైతం రోడ్లపై వంటావార్పు కార్యక్రమాలలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఉద్యమాన్ని ఆపడానికి ఆంధ్ర ప్రయత్నాలు చాలా జరిగాయని అన్నారు. అంతేకాకుండా యూనివర్సిటీలోని హాస్టల్స్ బంద్ చేస్తే సొంత డబ్బులతో భోజనం అందించామని తెలిపారు. అదేవిధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కి జీతాలు ఆపితే వారికి తాను స్వయంగా సహకారం అందించానని తెలిపారు. ధర్నాలలో మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తండ్రి వేముల సురేందర్ రెడ్డితో ధర్నా నిర్వహిస్తే ఫైర్ ఇంజన్ తీసుకువచ్చి వాటర్ తో మమ్మల్ని తడిపారని గుర్తు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ కు తరలించారని, కెసిఆర్ దయతో ఎమ్మెల్యేగా గెలిచి అదే పోలీస్ స్టేషన్ నుంచి గౌరవ వందనం స్వీకరించామని గుర్తు చేశారు.

అదేవిధంగా కెసిఆర్ తో కలిసి ఢిల్లీకి వెళ్లి రెండు నెలలు అక్కడే ఉన్నామని, ఎన్నో ఆటంకాల మధ్య కేసీఆర్ తో ఉన్న సందర్భాలను గుర్తు చేశారు. కెసిఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే విధంగా ఢిల్లీలో చెప్తే ఆశ్చర్యానికి గురయ్యారు అని తెలిపారు. దీక్ష దివాస్ తో కేంద్రం హడలెత్తిపోయి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, దీక్షా దివాస్ ఇంచార్జ్ ఫారుఖ్ హుస్సేన్, బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్, మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, సీనియర్ నాయకులు రాంకిషన్ రావు, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్యప్రకాశ్, సుదాం రవిచందర్, రాజారాం యాదవ్, రామ్ కిషన్ రావు, అలీం, బాజిరెడ్డి జగన్, గడ్డం సుమనా రెడ్డి, విశాలిని రెడ్డి, చింతకాయల రాజు, ఫహీం ఖురేషి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువుల్లో, క్రీడల్లో రాణించాలి






### ఆర్మూర్ టౌన్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ స్పోర్ట్స్

నేటి రోజుల్లో అత్యధికంగా ప్రభావితం చేస్తున్న సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో అంచలంచెలుగా రాణించాలని ఆర్మూర్ టౌన్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ నేతృత్వంలో ఈనెల 29 నుంచి మూడు రోజులపాటు ఆర్మూర్ లోని జావిద్ భాయ్ మినీ స్టేడియంలో జరిగిన 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళా హ్యాండ్ బాల్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ టోర్నీలో పాల్గొన్న తెలంగాణలోని మొత్తం పది జిల్లాలతో నిర్వహించిన గౌరవ వందనాన్ని ఆయన లాంఛనంగా స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగమోన్ చక్ర, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథి చేతుల మీదుగా తెలంగాణ హ్యాండ్ బాల్ సంఘం పతాకావిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా మైదానాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్ ను అధ్యక్షుడు చక్రును ప్రత్యేకంగా అభినందించారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన



క్రీడాకారులందరినీ అభినందిస్తూ నిజామాబాద్ జిల్లా బాక్సింగ్ క్రీడాకారిని నీకత్ జరీన్ ను ఆదర్శంగా తీసుకొని ఒలంపిక్ లో మెడల్ సాధించాలని తెలియజేశారు. క్రీడాకారులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువులలో, క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ మున్న, స్థానిక కౌన్సిలర్ ఫయాజ్, తెలంగాణ రాష్ట్ర హెడ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ దీపక్, నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్, సునీత, ఎస్. గంగాధర్, రాజేందర్, నాగేష్, నరేందర్, చిన్నయ్య, అజ్మత్, సంతోష్ ఠాగూర్, మాధురి, అవార్డ్ పార్క్ ఎండి బాబురావు, భూపతి, అంజు, మల్లికార్జున్, మజీద్ క్రీడాకారులు సాయి, రాహుల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీఈవో ను సన్మానించిన ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు చేతుల మీదుగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఘనంగా సన్మానించారు. వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాలల కవితా రచనా పోటీల విజేతలకు బహుమతుల ప్రదాన సభకు డీఈవో ను ముఖ్యాతిథిగా ఆహ్వానించినట్లు డాక్టర్ కాసర్ల తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ కు బాల సాహిత్య వేదికగా చేసిన సాహిత్య కార్యక్రమాలను, జిల్లా స్థాయిలో బాలల కోసం చేస్తున్న సృజన కార్యక్రమాలను వారు డిఈవో కు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసర్ల తాను రచించిన కవితా పుస్తకాలను డిఈఓ కు బహూకరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సంఘటన్ రాష్ట్ర సమావేశలకు హాజరైన మాక్లూర్ మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

రాజీవ్ గాంధీ సంఘటన్ రాష్ట్ర సమావేశలకు మాక్లూర్ మండల కాంగ్రేస్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశలు రాజధాని హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ అధ్యక్షులు బొమ్మమహేష్ హరయ్యారని,అలాగే మాక్లూర్ మండల మామిడిపల్లికి చెందిన గంగాధర్ గౌడ్, నిజామాబాద్ జిల్లా రాజీవ్ గాంది సంఘటన్ అధ్యక్షులు హాజరైయ్యారని మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్ తెలిపారు. ఈ సమావేశం లో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో కాంగ్రేస్ పార్టీకి మంచి పేరుందని అన్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారని, తెలంగాణారాష్ట్రం కాంగ్రేస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారని, మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్ తెలిపారు.కార్యక్రంలో వీరితోపాటు నవీన్,రఫిక్, పాల్గొన్నారు

## బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింస దుర్మార్గమైన చర్య



### ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ కాపర్తి గురు చరణం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బంగ్లాదేశ్ లో హిందూ దేవాలయాల మీద హిందూ ధర్మ ప్రచారకుల మీద జరుగుతున్న దాడులు దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి చర్యలను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘం డాక్టర్ కాపర్తి గురు చరణం అన్నారు. బంగ్లాదేశ్ లో హిందూ దేవాలయాల మీద హిందూ సంస్థల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో 150కి పైగా దేశాలలో ఇస్కాన్ ప్రేమ, ఆత్మీయత అనే అంశాల ఆధారంగా శ్రీకృష్ణ భక్తి తత్వాన్ని పెంపొందిస్తూ కోట్లాదిమందికి అన్నదానాలు నిర్వహిస్తూ లెక్కలేనని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, అలాంటి ఒక మానవత్వ సంస్థను మతతత్వ సంస్థగా చిత్రీకరించి సంస్థ ప్రచారకులను అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడమే కాకుండా అతి క్రూరమైన రీతిలో దాడులు చేస్తూ దేవాలయాలను విధ్వంసం చేసే దుర్మార్గమైన చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇస్కాన్ కేంద్ర నిర్వాహకుడు రామానంద రాయ్ ప్రభు దాస్ మాట్లాడుతూ ప్రేమించడం తప్ప ద్వేషించడం తెలియని ఒక అత్యున్నతమైన మానవత్వ సంస్థ ఇస్కాన్ మీద బంగ్లాదేశ్ లో జరుగుతున్న అరాచకం నిజంగా దురదృష్టకరమని ఇలాంటి చర్యల ద్వారా మానవత్వానికి ముప్పు వాటిల్లుతుందని, వెంటనే బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసను అరికట్టాలని ఇస్కాన్ సంస్థ మీద ఇస్కాన్ ప్రచారకుల మీద జరుగుతున్న దాడులను వెంటనే నిరోధించాలని, అక్కడి ప్రభుత్వాన్ని ఆ దిశగా ఒత్తిడి చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ హిందూ వాహిని బజరంగ్ దళ్, భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, దేవాలయ పరిరక్షణ సమితి మరియు అన్ని హిందూ సంస్థల ప్రతినిధులు మాదాసు స్వామి యాదవ్, వెంకటకృష్ణ, రఘు, మారుతి, అనిల్ కదం, సాయి ప్రసాద్, పటేల్ ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నాణ్యత లోపానికి ప్రభుత్వాలే కారణం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం లో జరుగుతున్న లోపాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమస్యపై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి. చక్రపాణీలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనాన్ని అందించడానికి 25 రూపాయలు ఖర్చవుతుంటే, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలకు ఐదు రూపాయలు 45 పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 8 రూపాయల 17 పైసలకు గాను, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 74 పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూపాయి 12 పైసలు పెంచుతూ ఉత్తర్వులు ఇయ్యడాన్ని ఏఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరోనా నుంచి నేటి వరకు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచకుండా, కార్మికుల వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తూ కేటాయించిన బడ్జెట్ లో నిధులు విడుదల చేయకుండా కార్మికులు పెట్టిన ఖర్చుల ను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద, బలహీన వర్గాలకు సంబంధించిన కార్మికులను సరైన భోజనం పెట్టట్లేదని బాధ్యులను చేస్తూ పని నుంచి తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల మెనూ చార్జీలను 25 రూపాయలకు పెంచాలని లేదా నిత్యవసర సరుకులను సిలిండర్ తో సహా ప్రభుత్వమే సరఫరా చేసి కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పదివేల రూపాయలను చెల్లిస్తూ అమలు చేయాలని అన్నారు. మెనూ చార్జీలు చెల్లించని ప్రభుత్వాలకు తమ ఇంటి నుంచి డబ్బులు పెట్టి పేద విద్యార్థుల కడుపు నింపి సేవ చేసే కార్మికులపై చర్యలు తీసుకునే అర్హత లేదని, ఒకవేళ చర్యలకు అధికారులు సిద్ధపడితే ఏఐటీయూసీగా ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేస్తున్నామన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 30-11-2024



# యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతు పనులు







**రోడ్లు - భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారీ వర్షాలకు రాష్ట్రంలోని ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి ప్రజా రవాణ వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్లు – భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా రోడ్లపై గుంతలు లేకుండా ఆధునిక సాంకేతిక పద్ధతులలో మరమ్మతులు చేపడుతుండడం వల్ల చాలాకాలం పాటు రహదారులు మన్నికగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని అన్నారు. నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అధికారులతో జిల్లా ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల నిర్మాణాలు, ఆర్ ఓ బీ పనుల ప్రగతి, ధాన్యం సేకరణ, రైతులకు బిల్లుల చెల్లింపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి**

ప్రగతికి చిహ్నంగా నిలిచే రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు హితవు పలికారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే కలెక్టర్ చొరవతో ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని, నిర్ణీత కాలవ్యవధిలో రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు రవాణా వసతిని మెరుగుపర్చేందుకు చొరవ చూపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సి.సి రోడ్లను బీటీ రోడ్లుగా, బీ.టీ రహదారులను ట్రాఫిక్ రద్దీ ఉండే చోట డబుల్ రోడ్డుగా మార్చాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని, ఈ మేరకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. కాగా, ఇందల్వాయి – భీంగల్ రోడ్డును రెండు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అటవీ అనుమతుల పేరుతో పనులను పెండింగ్ లో పెట్టడం సరికాదని అన్నారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలలో సుదీర్ఘ కాలం నుండి కొనసాగుతున్న ఆర్ఓబీ పనులను కూడా త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రోడ్ల నిర్మాణానికి వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక పంపాలి**

ఆర్మూర్ – జగిత్యాల, జగిత్యాల నుంచి మంచిర్యాల రోడ్డు నిర్మాణంపై దృష్టి సారిస్తామని, మద్నూర్ – భోదన్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి వారం రోజుల్లో సమగ్ర ప్రతిపాదనలు తనకు పంపించాలని, దానిని జాతీయ రహదారుల సంస్థకు పంపించి మంజూరీలు తెప్పిస్తానని మంత్రి అధికారులకు సూచించారు. రహదారులు అభివృద్ధి అయితే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామని అన్నారు. వార్షిక ప్రణాళికకు సంబంధించిన రోడ్ల పనులు తక్షణమే ప్రారంభించాలని, గడువు దాటితే మంజూరీలు వెనక్కి మళ్ళిపోయే ప్రమాదం ఉ ందన్నారు. రోడ్లతో పాటు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యంపై స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ కింద జిల్లాలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని, ప్రతి నివాస ప్రాంతంలో ఇంటింటికి రక్షిత నీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పెండింగ్లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.

**ఈ ఖరీఫ్ లో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..**

ధాన్యం సేకరణపై సమీక్ష సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని మంత్రి దృష్టికి తెచ్చారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 4 .86 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు పూర్తి చేశామన్నారు. రైతులకు 736 కోట్ల రూపాయల బిల్లులు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, సన్నాలకు 500 రూపాయల బోనస్ కింద 73 కోట్లు చెల్లించామన్నారు. మిగితా బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా వెంటదివెంట టాబ్ ఎంట్రీలు జరిపిస్తున్నామని అన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సైతం సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున రైతులు సన్నధాన్యం సాగు చేసేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సూచించారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం సన్న ధాన్యంకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా బోనస్ రూపంలో 500 రూపాయలు అందిస్తోందని అన్నారు. రైతులకు యాసంగి సాగుకు పెట్టుబడులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే టి. లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సు



**తరలివచ్చిన కల్లుగీత కార్మికులు,సంఘం కార్యకర్తలు, నాయకులు**

**తెలంగాణలో పదేళ్ల ప్రయాణం - కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై జిల్లా సదస్సు**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో పదేండ్ల ప్రయాణం కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై మహబూబాబాద్ జిల్లా సదస్సు కేజీ కేవిస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌని వెంకన్న ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం చింతపల్లి గ్రామం సిహెచ్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీ కేవిసు రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ,సుప్రజా హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు బబూరి ఉప్పలయ్య కేజీ కేవిస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కేజీ కేవిసు రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పది సంవత్సరాల కాలంలో కల్లుగీత కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం సంఘం కృషి చేసిందన్నారు. వృత్తిలో ఉపాధి, ఆధునీకరణకు అవకాశాలు అంశాలపై రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి వేలాది మందితో సభలు, సమావేశాలు, ధర్నాలు, బహిరంగ సభలు, నిరాహార దీక్ష లు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఫలితంగా కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం పోరాట విజయమే అన్నారు. వృత్తి పన్ను రద్దు, ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ పెంపు, నీరా ప్రాజెక్టు, ప్రమాదాలకు గురైన వారికి కార్పొరేషన్ నుండి ఆర్థిక సహకారం అందించడం, కాటమయ్య రక్షణ కవచం లాంటివి సాధించుకున్నామని అన్నారు. సుప్రజా హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గీతా వృత్తిలో ప్రమాదాలు జరిగిన గీతా కార్మికులకు సుప్రజ హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్నామని ఇప్పటివరకు 60 పైగా గీత కార్మికులకు ఉచిత వైద్యం అందించామని తెలిపారు. గీతా కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేసేది కల్లుగీత కార్మిక సంఘం ఒకటిన్నని అన్నారు. ఈరోజు నుండి గీతా కార్మికులకు వారి కుటుంబాలకు సుప్రజా హాస్పిటల్ లో ఒక ప్యాకేజీని పెడుతున్నామని అదే సర్దార్ సర్వాయి పాపన్న సుప్రజా హెల్త్ ప్యాకేజీ అని ఈ ప్యాకేజీ లో గౌడ కులస్తులకు రాయితీలతో కూడిన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని గీత కార్మికులు సద్వినాం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా సదస్సుకు విచ్చేసిన మరి కొంతమంది ముఖ్య అతిథులు కల్లు గీత కార్మిక సదస్సు ను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాల జిల్లా సదస్సుకు జిల్లా నుండి కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లు కార్మిక సంఘం రాష్ట్ర , జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ ది చెరిగిపోని సంతకం





**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

టైమ్స్ ఆఫ్ వార్త–మంచిర్యాల జిల్లా ప్రతినిధి

తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసిఆర్ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేసిఆర్ అమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ, దీక్ష స్ఫూర్తిని ప్రజల్లో రగిలిచేలా నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి ఆయన, దీక్ష దివాస్ కార్యక్రమ ఇంచార్జ్ తుల ఉమ తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నాటి ఉద్యమాన్ని గుర్తుచేసే ఫోటో ఎగ్జిబిషన్ ను బాల్క సుమన్, తుల ఉమా లు ప్రారంభించారు. అనంతరం కేసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చాడు అంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగిన కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తదనంతరం ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ మాట్లాడుతూ, ఏప్రిల్ 27,2001న తెలంగాణ ప్రజల ఆకాంక్షను అనుగుణంగా గులాబీ జెండా ఎగర వేసిన నాయకులు కేసీఆర్ అని నవంబర్ 29,2009న కేసిఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని గుర్తు చేశారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిద్రమైనదని, మరల నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అవే నిర్బంధాలు, అణచివేతలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంధకారంగా మారుతుందని విమర్శించారు. దీక్షా దివాస్ నుండి స్ఫూర్తి పొంది, కాంగ్రెస్ కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టడానికి తరుణం ఆసన్నమైందని స్పష్టం చేశారు. మరల ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలందరూ మరొకసారి ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, అధికార మదంతో వేధించేవారికి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా పార్టీ శ్రేణులందరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణలో మళ్లీ దొడ్డిదారిలో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రయత్నం

**తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షుడు మహిపాల్ యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ దొడ్డిదారిలో ఉద్యోగాల భర్తీ ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బ్యాక్ లాగ్ ఉద్యోగులను దొడ్డి దారిలో భర్తీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రెండు నెలల కింద ప్రభుత్వం దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకెళ్లినట్లు దానితో నామమాత్రంగా ఆపివేసి అందరు మర్చిపోయారని, అనుకొని మళ్లీ తొందర్లో నిరుద్యోగులకి అన్యాయం చేయడానికి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అక్రమంగా అడ్డాదారిలో భర్తీకి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నదని, ఈ భర్తీని ఆపకపోతే నేను నిరుద్యోగుల తరపున పోరాటం చేయడానికి ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. నిజామాబాదు గడ్డలో కూడా దొడ్డి దారిన బ్యాక్ లాక్ అభ్యర్థులు ఉన్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా విరమించుకోకపోతే మీ వివరాలు కూడా సేకరించి అక్రమంగా బ్యాక్ లాగ్ పోస్టులో ఎక్కుతున్న అభ్యర్థుల పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని,నిజామాబాదుతో పాటు మీగత జిల్లాలో కూడా ఈ ప్రయత్నం పై పోరాటానికి నేను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. గుట్టు చప్పుడు కాకుండా జిల్లాలలో మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ తదితర శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ జరుగుతున్నాయని, దీనివల్ల నిరుద్యోగ యువకులకు తీరని నష్టం చేకూరుతుందని, గతంలో కూడా నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. దీనికి ఎంక్వయిరీ కమిటీ అధికారికగా ఆర్డిఓ ని నియమించారని, అయినా కూడా 44 ఉద్యోగాలలో జరిగిన అవకతవకల గురించి ఇంకా పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వలేదని, 44 ఉద్యోగాలను అంగట్లో వేలం వేసి అమ్ముకున్నారని, వీటిలో కొన్నిటిని అమ్ముకోగా కొన్నిటిని బంధువులకి అప్పనంగా బంధుప్రీతితో కట్టబెట్టారన్నారు. ఒక్కో పోస్టుకి 16 లక్షల వారికి వసూలు చేసినట్టు తమదగ్గర సమాచారం ఉన్నదని చెప్పారు. అలాగే కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ రావు అన్న బిడ్డ బోయినుపల్లి సరితరావు తెలంగాణ జెన్కోలో ఎఈ ఎగ్జామ్ రాయకుండానే ఆమెకి ఎఈ పోస్ట్ ఇచ్చిన జెన్కో ప్రభాకర్ రావు ఆ పోస్టులో ఆమె పనిచేయకుండా ఇంట్లో ఉంటూ నెలకి 1,50,000 జీతం తీసుకుంటుందని, కేసీఆర్ ఓడిపోగానే వెంటనే వచ్చి ఉద్యోగంలో జాయిన్ అయిందని, ఇన్ని రోజులు ఎక్కడ కనిపించలేదు కదా అని పక్కనే ఉన్న ఉద్యోగులు అసలు ఈమె ఎప్పుడు ఎగ్జామ్ రాసింది, ఎప్పుడు రిక్రూట్ జరిగింది ఇన్ని రోజులు ఎక్కడా కనిపియలేదన్నారు. ఆరా తీస్తే తెలిసిన కటోరమైన నిజం వెలుగులోకి వచ్చిందన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే దొరలకి మాత్రము ఎగ్జామ్ రాయకుండా, చదువుకోకుండా, అసలు ఆమె ఇంజనీరింగ్ కూడా చేయకుండా, ఏఈ అయి నెలకి లక్షన్నర రూపాయలు ఎలా ఇస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులని మోసం చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత తరపున కోరుతున్నామన్నారు. అలా ఒక్కరు కాదు ఐదుగురిని భర్తీ చేసి ఒక్కో పోస్ట్ కి 30 లక్షల వసూలు చేశారని, ఆ ఐదుగురిని జెన్కోలో 2018 ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ట్రైని స్టూడెంట్స్ గా తీసుకొని వీరిని మొదట కాంట్రాక్ట్ ఒప్పందంపై తీసుకొని నెలకి 20 వేల వేతనం చెల్లించారు. ఆ తర్వాత వారిని పర్మినెంట్ పేరుతో బీరసారాల 30 లక్షల వరకు డిమాండ్ చేసి 2019 డిసెంబర్లో పదవ తేదీన జరిగిన జెన్కో 41వ పాలకమండలి సమావేశంలో వీరిని జన్కోలో విలీనం చేసుకునే ప్రతిపాదన లేవనెత్తి దానికి ఆమోదం లభించేలా చేశారు. దాంతో 2020 మార్చ్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ (జెఎఒ ) గా వీరిని నియమిస్తూ ఉత్తర్వులు వెలబడ్డాయని, 2022 మార్చ్ కల్లా వీరి రెండేళ్ల ప్రొబెషనరి పిరియడ్ పూర్తి కావడంతో ఆ కొలువులు పర్మినెంట్ అయ్యాయన్నారు. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే కనీస అర్హత లేని వారికి శాశ్వత ఉద్యోగాలు దక్కడం జెన్కోలో చర్చనీయా అంశంగా మారిందని, గత నోటిఫికేషన్ లో జరిగిన పరీక్షల్లో వీరంతా అనర్హులు అయినట్లు సమాచారం.. కాగా వరుస ఆరోపణల నేపథ్యంలో జెన్కో డైరెక్టర్ హెస్ఆర్ తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్లాగ్ నియామకాలని అడ్డుకోవాలని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో వివిధ శాఖలలో దొడ్డి దారిన జరిగే నియామకాలను అడ్డుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ప్రమోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయండి



**విద్యార్థి సంఘాల జేఏసీ పిలుపు**

**చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు (శనివారం) జరిగే ప్రభుత్వ పాఠశాల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, పిడిఎసుయు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు బి. రఘురామ్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల, కేజీబీవి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రేపు జరిగే బంద్ కి విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, పిడిఎసుయు జిల్లా అధ్యక్షులు నరేందర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్, పిడిఎసుయు ఆర్మూర్ డివిజన్ అద్యక్షులు ప్రిన్స్, పిడిఎస్యు జిల్లా నాయకులు మనోజ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
30-11-2024



# మూడు దశాబ్దాల పోరాట ఫలితమే సమగ్ర కుల గణన

- 2028లో బిసిల రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మూడు దశాబ్దాల పోరాట ఫలితమే సమగ్ర కుల గణన అని, కుల గణన తర్వాత బీసీ లకు రాజ్యాధికారం వస్తుందని 2028 లో రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు గత 23 రోజులుగా సమగ్ర కుల గణన సర్వే చైతన్య సదస్సు కొనసాగి, శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ముగింపు సభను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఊదరి చంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ ల కుల గణన సమగ్ర సర్వే కోసం నవంబర్ 6 నుండి అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు చైతన్య సదస్సును నిర్వహించామని తెలిపారు. బీసీ ల కుల గణన కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నామని బీసీ



కుల గణన జరగాలంటే బీసీ కులాల లెక్కలు తేలాలని బిసి కుల గణనతో చట్టబద్ధంగా హక్కులు సాధిస్తామని తెలిపారు. బీసీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలు అంటే బానిసలు కాదని తమ హక్కుల ద్వారా పాలించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 2028లో బీసీల ఐక్యత చాటాలని పిరికెడు శాతం ఉన్న వారు 60 శాతం ఉన్న బీసీలను పరిపాలించడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో 90 శాతం పట్టణ మాత్రంలో 70 శాతం మాత్రమే సమగ్ర కులగణన జరిగిందని, అక్రమ సంపాదన కలిగిన వారు కులగణనకు సహకరించలేదని, కుల గణన జరిగితే అక్రమంగా సంపాదించిన సంపాదన బట్టబయలు అవుతుందనే ఉద్దేశ్యంతో అగ్ర వర్ణాల నాయకులు కులగణనను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఆస్తులతో కుల గణనకు సహకరించని వారిని దేశ నుండి పౌర సభ్యత్వాన్ని తొలగించి, దేశం నుండి తరిమి కొట్టాలన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడినప్పటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 28 మంది ముఖ్యమంత్రులు అయ్యారని అందులో ఏ ఒక్కరు కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కుల గణన సమగ్ర సర్వే ద్వారా బీసీలకు రాజ్యాధికారం చట్టబద్ధంగా వస్తుందని తెలిపారు. బీసీలు లేనిదే చరిత్ర లేదని, సమాజానికి సంపద తెచ్చేది బీసీ లేనని, అటువంటి బీసీలను అగ్రవర్ణాల నాయకులు అణగ తొక్కుతూ రాజ్యమేలుతున్నారని, ఇక అగ్రవర్ణాల పాచికలు పారణీయమని తెలిపారు. బీసీ విద్యార్థులకు సుమారు 4 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే మంజూరు చేయాలని, లేనియెడల విద్యార్థుల తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. అనంతరం సమగ్ర కుల గణన సర్వే చైతన్య సదస్సుకు వచ్చిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఊదరి చంద్రమోహన్ గౌడ్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వరరావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రాంశెట్టి నరేందర్, వివిధ జిల్లాల అధ్యక్షులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు పట్టణం నుండి భారీగా తరలి వెళ్లారు. చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు మోటార్ సైకిల్ ర్యాలీతో మంచిర్యాల కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ, కేసిఆర్ తెలంగాణ సాధన కోసం దీక్ష చేపట్టి, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఉద్యమాలను ఉదృతం చేస్తారనైనారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, బోరిగం వెంకటేష్, కొంగల తిరుపతిరెడ్డి, తొగరి వెంకన్న లు పాల్గొన్నారు.

## లెక్చరర్ మృతి పట్ల సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న గోవర్ధనగిరి కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్, జిల్లా ప్రిన్సిపాల్ సంఘం ఉపాధ్యక్షులు గంధం బుద్ధిరాజ్, ప్రభుత్వ అధ్యాపకుల సంఘం (రిజిస్టర్ నంబరు711 సంఘం) జిల్లా అధ్యక్షులు బండారి భాస్కర్, మరో అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మి నారాయణ, కోటగిరి అధ్యాపకులు తీవ్ర సంతాపం ప్రకటించారు. అయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## మంత్రి కోమటిరెడ్డిని సన్మానించిన టీఎన్జీవోస్ టీఎన్జీవోస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అధికారిక పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి విచ్చేసిన రోడ్డు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పండ్ల బొకే అందజేసి సాధరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ టీఎన్జీవో సహాధ్యక్షుడు పెద్దోళ్ళ నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కోశాధికారి సుంకరి దినేష్ బాబు, అర్బన్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా కిరణ్, ఇందిర, గురుచరణ్, ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### తాపీ మేస్త్రి లో సంఘ గ్రామ అధ్యక్షుడుబీజిలకర నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేటలో జరిగే భవన నిర్మాణ కార్మిక, సీఐటీయూ అనుబంధ సంఘాల మహాసభకు శుక్రవారం తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామ నుండి తాపీ మేస్త్రిల సంఘం భారీ ఎత్తున బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు ముందుగా గ్రామం నుండి కళాకారులతో భారీ ఊరేగింపు కోలాటం చేస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు జిలకర నారాయణ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు చింతకుంట్ల సైదులు, ప్రధాన కార్యదర్శి జిలకర పరుశురాములు, సభ్యులు జలగం శ్రీను, మందుల యాదగిరి , ఏర్కలి నరేష్ , చింతకుంట్ల ఈరయ్య, చింతకుంట్లయాదగిరి, ఎరుకలి వీరన్న, చింతకుంట్లఅశోక్, చింతకుంట్లసైదులు, చింతకుంట్ల భిక్షం, చింతకుంట్ల శ్రీను (ఐకెపి), జిలకరసాలయ్య ,ఉపేందర్, గంట రామయ్య, చిలుకూరి రాజు, చింతకుంట్ల వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## వరుసగా నాలుగోసారి గణిత శాస్త్రంలో టాపర్గా గిరిజన బిడ్డ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల గణిత ప్రతిభ పరీక్షలో ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల - అంకోల్ తండా విద్యార్థిని కేతావత్రేణుకమండల టాపర్గా నిలిచింది. మండల టాపర్ గా నిలిచినందుకుపాఠశాల ప్రధానోపధ్యాయులుయు. బాలరాజు, ఉపాధ్యా యులు మహేష్, దొండోబా,అనంతరాజు,కల్పన తదితరులు విద్యార్థినిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం (టిఎంఎఫ్) మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి లక్మన్, సంజీవులు, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కుప్పకూలి తుది శ్వాస విడిచిన విద్యార్థి శివ జశ్విత్‌రెడ్డి

- యాజమాన్యం నిర్లక్ష్యమేనని ఆరోపణలు
- ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు
- విద్యార్థి మృతి పై వ్యక్తమౌతున్న సందేహాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

అనారోగ్యంతో అస్వస్థతకు గురైన విద్యార్థి ఆకస్మాత్తుగా కుప్పకూలి తుది శ్వాస విడిచిన సంఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందిన ఘటన శుక్రవారం ప్రగతి నగర్ లోని ఓ ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలో చోటుచేసుకుంది. బోధన్ కు చెందిన శివ జశ్విత్ రెడ్డి నిజామాబాద్ నగరంలో ఈ స్కూల్లో హాస్టల్ ఉంటూ తొమ్మిదో తరగతి చదివే విద్యార్థి అనారోగ్యం బారీన పడడంతో విద్యార్థి పాఠశాల వాడెన్ కు తెలిపాడు. సదరు వాడెన్ విద్యార్థికి వామి కాయిన్డ్ టాబ్లెట్ ఇచ్చానని తెలిపారు. బాబుకు అంతకుముందు రోజు రాత్రి 7 గంటల సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఉదయం వస్తామని తెలిపారని వారు తెలుపుతున్నారు. అలాగే రాత్రి 10 గంటలకు సైతం తమ బాబుతో మాట్లాడమని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉదయం ఏడు గంటలకు కూడా తల్లిదండ్రులు ఫోన్ చేశారని, బాబుతో మాట్లాడామని చెప్పారు. ఆ తర్వాత 9 గంటల 45 నిమిషాలకు పాఠశాల హాస్టల్ వద్దకు చేరుకోగా మూడో అంతస్తులో ఉన్న శివ జశ్విత్ రెడ్డి నడుచుకుంటూ ఒకటవ అంతస్తుకు దిగుతున్న క్రమంలో ఆకస్మాత్తుగా కుప్పకూలి పడిపోయాడు. విషయం తెలుసుకున్న తండ్రి బాబును పక్కనే ఉన్న ప్రతిభ ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పత్రి వైద్యులు మొదట ఈసీజీ చేసి శివ జస్విత్ రెడ్డి మృతి చెందాడని 10:02 నిమిషాలకు వైద్యులు దృవీకరించారు. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకొని వెళ్లే సమయంలో తప్పనిసరిగా పాఠశాల యాజమాన్యం రావాల్సిందేనని పట్టుకొని కూర్చున్నారు. పాఠశాల యాజమాన్యం రాలేక హాస్టల్ వాడెను పంపించారు. అక్కడికి వచ్చిన హాస్టల్ వార్డెన్ శివ జశ్విత్ రెడ్డి కి వామిటింగ్ చేసుకుంటున్న అని చెప్పడంతో కేవలం వామి కైండ్ టాబ్లెట్ మాత్రమే ఇచ్చానని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత ఏమయిందో తనకు తెలవదని వారి ముందు చెప్పుకొచ్చాడు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

### పరిస్థితి వికరిస్తే ఆసుపత్రికి తీసుకెళ్లకపోవడం నిర్లక్ష్యమే...

విద్యార్థి మృతికి యాజమాన్యం నిర్లక్ష్యమేనని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ పాఠశాలలో చదువుకుంటున్న 9వ తరగతి విద్యార్థి శివ జశ్విత్ రెడ్డి మృతి యాజమాన్యం నిర్లక్ష్యమేనని తల్లిదండ్రులు భాస్కర్ రెడ్డి, శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి నుంచి బాబుకు వాంతులు అయితే పక్కనే ఉన్న హాస్పిటల్లో చూపించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వారు వచ్చాకే హాస్టల్ నుంచి పడిపోయిన విద్యార్థిని తీసుకొని పోయి పక్కన ఉన్న ప్రతిభ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు పరీక్షించి ఈసీజీ చేసి సాత్యుయేషన్ చూశాక మృతి చెందాడని తెలియజేశారన్నారు. పాఠశాల యాజమాన్యం ఎంత నిర్లక్ష్యం వహిస్తుందో



అర్థమవుతుందని చేతు కందిన కొడుకు పాఠశాలలో మృతి చెందడం బాధాకరమన్నారు. కనీసం అక్కడ ఉన్న ఉపాధ్యాయులు గాని ఇన్చార్జులు గాని యాజమాన్యంగాని పట్టించుకోకపోవడం గమనార్హం. విద్యార్థి చనిపోతే కనీసం చూడడానికి రాక ఇలా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.

### పాఠశాల వర్గాలు ఆసుపత్రికి వెళ్ళకపోవడం చర్చనీయాంశం

10 గంటలకు విద్యార్థి చనిపోతే కనీసం విద్యార్థిని చూడడానికి పాఠశాల అధ్యాపకులు గాని యాజమాన్యం గాని రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పాఠశాలలోనే చదువుతున్నప్పుడు విద్యార్థి చనిపోతే పాఠశాలను బందు ఉంచకుండా కొనసాగించడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థి ఓ క్రీడాకారుడని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఇలా జరగడానికి పాఠశాలలో హాస్టల్లో ఏదో జరిగి ఉంటుందని భావిస్తున్నారు. విద్యార్థి మరణానంతరం పలు సంకేతాలు రావడంతో మరిన్ని అనుమానాలు వ్యక్తమయ్యాయి.

### క్యాంపస్ చుట్టూ భారీ పోలీసు బందోబస్తు..

అయితే విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న నాల్గవ టౌన్ పోలీసులు నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్, నగర సిఐ శ్రీనివాస్ రాజ్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలడి తెలుసుకున్నారు. వెంటనే కాకతీయ క్యాంపస్ చుట్టూ భారీగా పోలీసులను మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా బందోబస్తును ఏర్పాటు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఎంత చెప్పినా యాజమాన్యం రాకపోవడంతో పాఠశాలకు వెళ్లి అడిగే ప్రయత్నం కుటుంబ సభ్యులు చేసేందుకు ప్రయత్నించారు. కానీ అక్కడ ఏమి జరిగినా బాధ్యులు మీరే అవుతారు అని సిఐ శ్రీనివాస రాజ్ క్లుప్తంగా వివరించేసరికి వెనుతిరిగారు. అక్కడి నుంచి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## క్రమశిక్షణతో కష్టపడితే జీవితంలో ఉన్నత స్థానం

### రామగుండం అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని రామగుండం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు బెల్లంపల్లి హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన సాయుధ దళ పోలీసుల సమీకరణ కవాతుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, గౌరవ వందన స్వీకరించారు. అనంతరం ఆర్మ్ డ్ రిజర్వ్, సాయుధ దళాల ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మొనల్ డ్రిల్, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ ను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,సిబ్బంది అడిగిన పోలీసచ వెల్ఫేర్ కు సంబంధించి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏఆర్ సిబ్బంది ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బందికి సహాయంగా విధులు నిర్వహిస్తున్నారని, క్రమశిక్షణతో పని చేస్తూ, ఆ రంగాలకు మంచి పేరు తీసుకు వస్తూ, లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పనిచేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నత దృష్టికి తీసుకురావాలని సూచించారు. బెల్లంపల్లి ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ కార్యాలయం, మోటర్ వెహికల్ కార్యాలయ రికార్డులను, బెల్లంపల్లి ఆర్మ్స్, ఆర్ఐ స్టోర్, రికార్డులను, బిడి టీం, డాగ్ స్క్వాడ్, వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ వామనమూర్తి, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పాత పురపాలక సంఘ భవనంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై క్యాంటీన్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . అనంతరం బాన్సువాడ పట్టణంలోని మాతా శిశుఆసుపత్రి ఆవరణలో తాత్కాలికంగా నిర్మించే షెడ్డునిర్మాణపనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ,బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ,పాల్గొన్నారు.



## స్నేహితురాలికి ఆర్థిక సహాయం..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ఏడవ తరగతి 1983–84 బ్యాచ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాన్స్వాడ లో ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా తోటి స్నేహితురాలు నసీమా బేగం కి ఆర్థిక పరిస్థితి ,ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కూతురు పేరు మీద సుకన్య సమృద్ధిలో 20వేల నగదును జమ చేయడం జరిగింది. దాంతోపాటు 15 లక్షల ,20 లక్షల ఇన్సూరెన్స్ పాలసీని కూడా స్నేహితుల తరఫున ఆమెకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితుల బృందం డా.పుట్ల అనిల్ కుమార్, ప్రశాంత్ ఆచార్యులు, కాసోజి శేఖర్ బాబు, అబ్దుల్ రజాక్, గంగులాల్ ఇతర మిత్రబృందం పాల్గొనడం జరిగింది. ఈ విధంగామిత్రులు ఎవరికైనా ఆర్థిక పరిస్థితి బాగా లేకుండా మమ్మల్ని సంప్రదించాలని డా.పుట్ల అనిల్ కుమార్ తెలియజేయడం జరిగింది.

# లగచర్లలో భూసేకరణ నిలిపివేత ప్రజలవిజయం

**బాధిత రైతుల పక్షాన పోరాడిన ఎల్ హెచ్ పి ఎస్ (1-7-1997), ప్రజా సంఘాలు,వామపక్ష పార్టీలకు ధన్యవాదాలు**

**లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్‌పిఎస్) జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం,లగచర్లలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడంతో ఎటువంటి భూసేకరణ చేపట్టబోమని నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం ఎల్ హెచ్ పి ఎస్,గిరిజన,ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీల విజయమని లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ ఒక



ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి ఇష్టారాజ్యంగా పరిశ్రమల పేరుతో భూసేకరణ చేపడితే ప్రజలు ఎలా తిరగబడతారో లగచర్ల ప్రజలు నిరూపించారన్నారు. లగచర్ల లో బాధిత గిరిజనులు,దళితులు,పేదల పోరాటానికి ఎల్ హెచ్ పి ఎస్,గిరిజన,ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు అండగా నిలిచి పోరాటాన్ని ఉధృతం చేశాయని తెలిపారు. లగచర్ల బాధిత రైతులతో పాటు అండగా వెళ్లిన గిరిజన, ప్రజా సంఘాల నాయకులు ఆప్రాంతానికి వెళ్లనీయకుండా పోలీసుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడి యుద్ధ వాతావరణాన్ని సృష్టించిందని ఆరోపించారు. పోలీసు నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు కొనసాగించిన ఎల్ హెచ్ పి ఎస్, గిరిజన,ప్రజా సంఘాలు ,వామపక్ష పార్టీలకు అభినందనలు తెలిపారు. లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) లగచర్ల లో ఆందోళన చేసిన సందర్భంగా పోలీసుల ద్వారా ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించి, అక్రమ అరెస్టులకు పాల్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా భూసేకరణ చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని లగచర్ల ఘటన హెచ్చరిక లాంటిదని అన్నారు. లగచర్ల బాధిత గిరిజన, పేద రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మైనింగ్ స్టాఫ్, ఈ అండ్ ఎం సిబ్బంది సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం గురువారం నిర్వహించిన కార్పొరేట్ స్థాయి స్ట్రక్చర్ సమావేశాలలో మైనింగ్ స్టాప్, ఈ అండ్ ఎం సూపర్ వైజర్ సిబ్బందికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడానికి హర్షిస్తూ శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిపై సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గని ఇంచార్జ్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. అనంతరం మైనింగ్ స్టాప్, ఈ అండ్ ఎం సూపర్ వైజర్ సిబ్బంది మాట్లాడుతూ, గురువారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి మధ్య పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదరడం జరిగిందని తెలిపారు. మైనింగ్ స్టాప్ సూపర్వైజర్ గా పని చేస్తూ, మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించడంతోపాటు గతంలో డిస్మిస్ అయిన జెఎంఈటి సిబ్బంది అందరిని తిరిగి తీసుకోవడానికి యాజమాన్యం ఒప్పుకోవడం హర్షనీయమని తెలిపారు మీ కార్యక్రమంలో ఏఐటీయూసీ



గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేం లాల్, మైనింగ్ స్టాప్ పిట్ కార్యదర్శి, బ్రాంచ్ ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి బానోతు నాగేశ్వర్ నాయక్, ఓవర్ మెన్ జైనాథ్, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ సురేందర్, మెకానికల్ ఫోర్ మెన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కుమార్, మైనింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్టు రాజీవ్ దేశాయికి శ్రద్ధాంజలి ఘటించిన ఎం సి.హెచ్ సిబ్బంది..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా దవాఖానలోనీ ఏఆర్టి కేంద్రంలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాజశేఖర్ దేశాయి జోగిపేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,శుక్రవారంసూపరింటెండెంట్ డాక్టర్ విజయ లక్ష్మి , ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తో కలిసి రాజశేఖర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ఆయన సేవలు మరువ లేనివి అని అన్నారు. ఆయన అకస్మిక మృతి తీరని లోటని ఆవేదన్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ సుజాత, డాక్టర్ విజయ భాస్కర్, సిబ్బంది నవీన్, హరిప్రసాద్, పాల్గొన్నారు.

# బీర్కూర్ ఏఎంసీ ప్రమాణ స్వీకరణలో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో బీర్కూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి .పోచారం సమక్షంలో నూతన బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన దుర్గం శ్యామల శ్రీనివాస్ , వైస్ ఛైర్మన్ యామ రాములు పాలక వర్గ సభ్యులు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ... బీర్కూర్ మార్కెట్కమిటీనూతనఅధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన దుర్గం శ్యామల శ్రీనివాస్ కి, వైస్ ఛైర్మన్ యామ రాములు కి, పాలకవర్గసభ్యులకుశుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి శ్యామల ,ఉమ్మడి బీర్కూర్ ఎంపీపీగా, దుర్కి సర్పంచ్ గా రాజకీయాల్లో అనుభవం ఉంది. ఉమ్మడి బీర్కూర్ మండలంలో నిజమైన కార్యకర్తకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి రావాలని సంకల్పించాను,దీనికి తోడుగా బాలరాజు సైతం సమర్ధించారు, ఎన్నో అడ్డంకులు వచ్చినపెద్దలను ఒప్పించాను,కొంత మందికి బాధ కలిగిఉండవచ్చు కాని సరైననిర్ణయం అని ఒప్పుకున్నారు. వైస్ ఛైర్మన్ యామ రాములు స్థానికనాయకులు, రైతు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఛైర్మన్ గా ఉండాలని నిర్ణయం తీసుకున్నాము, ఉమ్మడి మండలాల నాయకుల సమక్షంలో పాలకవర్గ సభ్యులను ఎంపిక చేసిన పేర్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అందించాము, ప్రభుత్వం శ్యామల కి చైర్ పర్సన్ గా ఉత్తర్వులు జారీచేసింది.రైతు రుణ మాఫీ విషయానికివచ్చేసరికి ఇప్పటికే 2 లక్షల రూపాయల లోపు ఉన్న రైతులు 23లక్షల మందికి 18 వెల కోట్ల రూపాయల రుణమాఫీని చేసిన ఒకే ఒక ప్రభుత్వం అంటే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇంకా కొంత మంది 2 లక్షల రూపాయల లోపు ఉన్న రైతులు రుణమాఫీ కావాల్సి ఉంది సాంకేతిక సమస్యల వలన రుణమాఫీ కాకపోవచ్చు, వారు సుమారుగా 4 లక్షల మంది రైతులు ఉన్నారు అని గుర్తించారు వారికికూడా 2500కోట్ల రూపాయలను రుణమాఫీ చేయబోతున్నారు. మిగిలిన 2లక్షల రూపాయల కంటే ఎక్కువ ఉన్న రైతులకు రుణమాఫీ జరుగుతుంది, వారి కోసం సుమారుగా పన్నెండు వేయిల కోట్లు అవసరం వారికి కూడా త్వరలో రుణమాఫీ జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రైతు,లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీకి ధన్యవాదములు

**చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



వరంగల్ జిల్లా వాసుల దశాబ్దాల కల నెరవేరింది కాజీపేట రైల్వే కోచ్ ఏర్పాటుకు కింద ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది విభజన చట్టంలో ఇచ్చిన హామీమేరకు బీజేపీ ప్రభుత్వం నెరవేర్చింది కాజీపేటలోని రైల్వే వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీని ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గా అప్ గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది గురువారం ఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో కీలక భేటీ జరిగింది కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృతంలోజరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు ఈ ప్రాజెక్టు 2025 ఆగష్టు వరకు పూర్తి చేయనున్నారు త్వరలోనే కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వనుంది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాజీపేట సమీపంలో ఉన్నటువంటి అయోధ్య పురిలో 160 ఎకరాలలో 521 కోట్లతో వ్యాగన్ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు ఈ యూనిట్ దేశంలోనే రెండో అతిపెద్ద యూనిట్ దీనివలన సుమారుగా 4000 మందికి స్థానికులకు ఉపాధి లభిస్తుంది దీని ద్వారా మొదటి ఏడాది 1200 వందల వ్యాగన్ల తయారీ,రెండవ ఏడాది 2400 వ్యాగన్ల తయారు చేస్తారు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన రైల్వే తో వ్యాగన్ల తో పాటు,కోచులు, రైలింజన్ల తయారుచేస్తారు దీనితో పాటు ఎం ఎం టి ఎస్ వందే భారత్ కూడా సంబంధించిన పరికరాలను తయారు చేస్తారు గతంలో 1982 లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరై పంజాబ్ కి తరలించడం జరిగింది మరల నరేంద్ర మోడీ కృషితో ఇప్పుడుతెలంగాణ లో ఏర్పాటు చేయడానికి తెలంగాణ సమాజం సంతోషం వ్యక్తం చేస్తుంది అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# దీక్ష దివాస్ లో మండల బిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కే చంద్రశేఖర రావు తెలంగాణ సాధన లక్ష్యంగా,అమర నిరాహార దీక్ష చేపట్టిన నవంబర్ 29వ తేదీని పురస్కరించుకొని, దీక్ష దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దీక్ష దివాస్ కార్యక్రమం అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇన్చార్జి తక్కెళ్ళపల్లి రవీందర్ , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు , మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ , నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బూసిపోగు అబ్రహం ను, బి ఆర్ ఎస్ పార్టీ కండువ కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లారైతు సంఘం నాయకులు మంకెన రమేష్ , జిల్లా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంకాయల పాటిలచ్చయ్య, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నారపోగు నాగయ్య , మండల మాజీ వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు , చింతకాని మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు ,మండల రైతు సంఘం నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ , మండల రైతు సంఘం నాయకులు నెల్లూరు రమేష్,ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అంబటి వెంకటి , నాగులవంచ గ్రామ పార్టీ అధ్యక్షులు శిలివేరు సైదులు, పార్టీ కార్యదర్శి ముప్పిడి వెంకన్న ,బిఆర్ స్ పార్టీ రైతునాయకులు అంబటి సైదేశ్వరావు , దళిత బంధు నాయకులు మొండితోక వీరనాగయ్య , గంధం సుధాకర్, తదితరులుపాల్గొన్నారు.

# జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో ఆల్ ఇండియా బాక్సింగ్ మెన్ అండ్ ఉమెన్ జట్ల ఎంపిక

**ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఫిజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీ బాక్సింగ్ మెన్ అండ్ ఉమెన్ జట్లు ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ ఎంపిక సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గురుకాశి యూనివర్సిటీ పంజాబ్ లో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో జేఎన్టీయూ జట్లు పాల్గొన్నట్లు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ యన్ యస్ దిలీప్ తెలిపారు. ఇక్కడ ఎంపికైన జట్లు, డిసెంబర్ 18 నుండి 26 వరకు జరిగే ఆల్ ఇండియా బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో జట్లు పాల్గొననున్నాయి.

# డిసెంబర్ 4 న పెద్దపల్లిలో సిఎం సభ

డిసెంబర్ 4 వ తేదీన పెద్ద పల్లిలో నిర్వహించే యువ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. పెద్దపల్లిలో డిసెంబర్ 4 వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డిజి నాగిరెడ్డి, అడిషనల్ డిజి మహేష్ భగవత్, సిఎంఒ అధికారి వేముల శ్రీనివాసులు, సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, పెద్దపల్లి కలెక్టర్ హర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్‌లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణి లో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు.

# ఘనంగా దీక్షా - దివస్ వేడుకలు...

**ఎమ్మెల్యే కృష్ణా రావు**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరో నాయకులు ఉద్యమాలు చేసిన ఉద్యమం కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దీక్షా దివాస్ సందర్భంగా మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా ఇంచార్జ్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు నేను ఎప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టలేదని ఎమ్మెల్యేగా గెలిచాక ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అసెంబ్లీలో ఒక బాధ్యతగా కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుకుంటూ రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు చేయవలసిన అభివృద్ధి పనులను జరిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేత మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చేసిన అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న ఇబ్బందులను అభివృద్ధి పక్కతోవ పట్టించి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా చేస్తున్న మాయమాటలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎమ్మెల్యేగా తాను నిలబడతానని ప్రతి ఒక్కరూ కష్టపడి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన కేసీఆర్ ని చేసుకునే వరకు పోరాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, స్వామి గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు ,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కూకట్ పల్లి కో - ఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు పాల్గొన్నారు. దీక్షా - దివస్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం యం. ఎల్. ఎ మాధవరం కృష్ణా రావు నాయకత్వములో నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల నుడి కార్పొరేటర్లు, పార్టీ నాయ కులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీగా తరలి వచ్చి దీక్షా దివస్ కార్యక్ర మం విజయవంతము చేసారు. ఈ కార్యక్రమలో పాలుగొన్న పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలకు అందరికి ధన్యవాదాలు తెలిపిన యం.ఎల్. ఎ మాధవరం కృష్ణా రావు...

# వ్యాస రచన పోటీలో రామకృష్ణాపురం విద్యార్థిని

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రేనోబుల్ ఎనర్జీ రిసోర్స్ అనే అంశం పై చింతకాని మండల స్థాయి వ్యాస రచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామకృష్ణాపురం విద్యార్థిని సిహెచ్ కోమలి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు మాధవి దేవి, అలాగే పాఠశాల సిబ్బంది రమేష్ ,కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కిరణ్మయి, వెంకయ్య, ధర్మరాజు, పాషా, సిద్దార్థ్ అభినందించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
30-11-2024



# ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలు, డైట్ చార్జీలు పెంచడం హర్షనీయం

## పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్లో అధికారుల రాత్రి బస చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన మొదలై ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో కల్పిస్తున్న వస్తువులను అధికారులు పరిశీలించేందుకు హాస్టల్లో అధికారుల బస కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు ,కాస్మటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం హర్షనీయమని తెలిపారు. శుక్రవారం భువనగిరి సింగన్నగూడెం ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టి ఎస్సి బిసి మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ హాస్టల్లో అధికారుల రాత్రి బస కార్యక్రమాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా అధికారులందరూ ప్రభుత్వానికి ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోనకొండ రాములు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎండి మాక్సూద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కళ్య స్వాతి ,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా నాయకులు రత్న రాజశేఖర్, దకూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ,అయ్యప్ప స్వామి మహా అన్నదానంలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ సాయిబాబా ఆలయంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు నిర్వహించే నిత్యాన్నదానం కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేలాదిమంది స్వాములకు నిత్యాన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నా నిర్వాహకులపై శేరిలింగంపల్లి ప్రజలపై ఆ హరిహర పుత్రుడి దీవెనలు ఉండాలని కోరారు. %ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్ సెల్ చైర్మన్ శ్రీ.నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,ప్రవీణ్ గౌడ్, శేఖర్ ముదిరాజ్,ప్రవీణ్,పద్మ రావు,లక్ష్మణ్,ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ గౌడ్,సాయి యాదవ్,కృష్ణ గౌడ్,సంగారెడ్డి,శేఖర్ యాదవ్, మస్తాన్, శ్రీను, రాము, కృపకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జగన్ మోహన్,మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు ముదిరాజ్,రాజ్,అశోక్,భాస్కర్,బాలకృష్ణ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజక వర్గం బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డి ,ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్ పల్లి లోని జీవీఆర్ కార్యాలయం లో సంప్రదించగా కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది.. వారికి రూ.2,50,000ల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది..ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి సోదరుడు అభినాష్ రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరుణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్ )కి కృతజ్ఞతలు తెలియజేశారు....

# అగ్నికి ఆహుతైన మొక్కలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో వేపుగా పెరిగిన మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఎడపల్లి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై డివైడర్ మధ్యలో వేపుగా పెరిగిన మొక్కలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. దీంతో పచ్చగా ఉన్న మొక్కలు కాలిపోయాయి.ఒకవైపు ప్రభుత్వం అడవుల పెంపకానికి కృషి చేస్తుంటే ఇలాంటి ఘటనలు ప్రభుత్వ లక్ష్యానికి దూరం చేస్తుంది.మొక్కలను కాల్చివేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# అభివృద్ధి పనులు, సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ని కలిసీన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిశారు నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై సమస్యలపై ఇరువురు సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు ఉన్న నాలాను వెడల్పు చేసి రాజీవ్ నగర్ సఫ్దర్ నగర్ తదితర బస్తీలను ముంపు నుండి రక్షించాలని, బాలనగర్ నాలా కు రిటైనింగ్ వాల్ నిర్మించాలని రమేష్, జోనల్ కమిషనర్ కి సూచించారు. బోయిన్పల్లి చెరువును సుందరీకరించాలని కైతలాపూర్ వద్ద రెయిన్బో విస్టా వరకు రహదారిని వెడల్పు చేయాలని హౌసింగ్ బోర్డ్ లోని వన్ సిటీ వద్ద వరద నీటి కాలువ ఏర్పాటు తొమ్మిదో ఫేసులో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ రమ్య గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని రమేష్ సూచించారు ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు దీనిపై జోనల్ కమిషనర్ చౌహన్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు.

# ఉద్యమకారుల కృషివల్లే స్వరాష్ట్రం సాకారం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రేగా కాంతారావు,

## -ఉద్యమకారులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



ఉద్యమకారుల త్యాగం వారి కృషి మరువలేనిదని రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారం కొత్తగూడెం బిఆర్ఎస్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అద్యక్షతన ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమంలో తెలంగాణ స్వరాష్ట్ర కోసం పోరాడిన ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్రం సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగం కృషి మరువలేనిది అన్నారు. కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కెసిఆర్ ను కడుపున పెట్టుకొని కాపాడుకున్నారన్నారు. కెసిఆర్ ను అరెస్టు చేసి ఖమ్మంకు తీసుకొచ్చిన తరుణంలో ఖమ్మం జిల్లాలో కనీవిని ఎరుగని రీతిలో ఉద్యమం చేపట్టి అప్పటి ప్రభుత్వానికి చుక్కలు చూపించారన్నారు. కెసిఆర్ ఏ పిలుపునిచ్చిన ఉద్యమకారులు అగ్రభాగాన నిలిచి ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు. వారి కృషి వల్లే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని. అలాంటి ఉద్యమకారులను సన్మానించుకోవడం తనకు తృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన ఉద్యమకారులు లింగయ్య, జాఫర్, హరీష్, శ్రావణ్, కృష్ణ, రమేష్ , రమేష్ నాయక్, చల్లపల్లి రాజా, రాము, పోట్రు వెంకటేశ్వర్లు, ముస్తఫా, లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా యువజన నాయకులు అనుదీప్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందు మహాసంఘ్ సభను విజయవంతం చేయండి

## విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామెలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



నేడు చంద్రుగొండలో నిర్వహించే విశ్వ హిందూ మహాసంఘ్ గిరిజన పూజారులు సభను విజయవంతం చేయాలని విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామెలు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రము ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న శివభక్తులు, గిరిజన పూజారుల, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదీన చంద్రుగొండ లోని లక్ష్యా గార్డెన్ లో మధ్యాహ్నం 12 గంటలకు మహా సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ కోఆర్డినేటర్ శాంతి ముఖేష్ నాథ్, మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, బిజేపి ఉత్తర భారతదేశం ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్దాస్ శర్మజీ, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరీ, తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక అద్యక్షులు వైభవ సూర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పలివాలి, కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరవిజీ, పాల్గొననున్నారు. అలాగే నాలుగు జిల్లాలకు చెందిన గిరిజన పూజారులు తదితరులు పాల్గొన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# రైతు పండుగను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రైతు పండుగను విజయవంతం చేయాలని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు పండుగ మహబూబ్నగర్ లో జరుగుతుందని ఈబహిరంగ సభలో సీఎం బోనస్ రుణమాఫీ రైతుల ను ఉద్దేశించి మాట్లాడుతారన్నారు. ఈ సభను వీక్షించేందుకు ఎడపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించవచ్చని శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఎడపల్లి రైతు వేదికకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్ధిరామేశ్వర్ తెలిపారు.

# మన ఇసుక పాలసీ మాటున అక్రమ ఇసుక రవాణా

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మన ఇసుక మన వాహనం పాలసి మాటున అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్కడ నియమించబడిన ఎస్ ఆర్ ఓ ట్రాక్టర్ నెంబర్ తో స్లాట్ బుక్ చేసుకొని వాహనాన్ని రించ్ లోకి అనుమతించి. తిరిగి ట్రాక్టర్ లోడ్ అయ్యి బయటకు వెళ్లేటప్పుడు ఫోటో తీసి ఆన్లైన్ లో నమోదు చేయాలి. బుకింగ్ చేసుకున్న స్థలానికి చేరుకున్న తర్వాత వచ్చిన ఓటీపీని తిరిగి ఎంటర్ చేసిన అన్ లోడుకు అనుమతించాలి. ఎస్ ఆర్ ఓ మామూళ్ల మత్తులో పడి ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇసుక అక్రమ రవాణాకు వత్తాసు పలుకుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక పాలసినీ అడ్డుపెట్టుకొని పెట్టుకుని అక్రమ ఇసుక రవాణా దారులు రెచ్చిపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న ఎస్ ఆర్ ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉంటారు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అని నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్పదినం -దీక్ష దివస్ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర డివిజన్ బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి, రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర ( శంషాబాద్ ) నందు మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం పటోళ్ల కార్తీక్ రెడ్డి శేర్లింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.. రంగారావు మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు 2009, నవంబరు 29న నిరాహార దీక్ష మొదలుపెట్టిన కేసిఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి ఉపశమన చర్యలతో కేంద్రం తెలంగాణ ఉద్యమాన్ని చల్లార్చే యత్నాలను తీవ్రతరం చేసింది అయితే కాలంగడుస్తున్న కొద్దీ మరో ఉద్యమం పురుడుపోసుకుంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమతి స్థాపకుడు కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపాడు తెలంగాణ వచ్చుడో...కేసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009, నవంబరు 29వ తేదీన ఆమరణ దీక్షకు పిలుపునిచ్చారు 11 రోజుల సుధీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకంచేసిన కేసిఆర్ తెలంగాణ



ఏర్పాటు ప్రకటన తరువాత తన ఆమరణ దీక్షను విరమించాడు చావు నోట్లో తలపెట్టి తెలంగాణ ను తీసుకొచ్చిన కేసీఆర్ ని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని దుర్భాషలాడం, సోనియాగాంధీని ఒకప్పుడు బలిదేవత అని చెప్పి ఇప్పుడు దేవతగా కొలవడం వారి రెండు నాలుక ధోరణికి నిదర్శనం ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన మీద దృష్టి పెట్టాలని వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చాలని కోరుతున్నాము అంతేగాని కెసిఆర్ ని విమర్శించడం వారిని నామరూపాలు లేకుండా చేయాలని వారు అనుకోవడం ఒక మూర[illegible]త్వం ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిందే కెసిఆర్ తెగింపు వల్ల తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు కేసీఆర్ ప్రజల గుండెల్లో కొలువై ఉంటారు అని అన్నారు...

## బోధన్ నియోజకవర్గంకు 50లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధుల మంజూరు...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్ /ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు గాను ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు అయినట్లు బోధన్ నియోజకవర్గం బీజేపీ నాయకులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం ఓప్రకటన విడుదల చేశారు.బోధన్ మండలంలోని కల్దుర్కి,హంగార్గ, బర్దిపూర్, హున్సా, వార్డు నంబర్ 10,11,34లలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 50లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులను ఎంపీ అరవింద్ ద్వారా మంజూరు అయినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు గ్రామాల్లో గ్రామసభలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గ్రామసభలో నిర్వహించినట్లు ఎంపీఓ శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు.ఎడపల్లి మండలంలోని కుర్నా పల్లి, బాపునగర్,ధర్మారం, పోచారం, జంలం, ఎమ్మెస్సీ ఫారం, గ్రామాల్లో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు ఉంటాయని ఎంపీఓ తెలిపారు.ఉపాధి హామీ పనుల వివరాలు చెల్లించిన డబ్బులు తదితర అంశాలను ఈగ్రామ సభల్లో చర్చిస్తారని ఆమె వివరించారు.

## నూతన ప్రారంబోత్సవం చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-అమీన్పూర్:



పటాన్చేరు నియోజకవర్గంఅమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రణీత్ గ్రీన్ ఫీల్ కాలనీలో శుక్రవారం ఫ్రెష్ కట్సనీ పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, నవనీత జగదీష్, కవిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు తులసి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గా మాతను దర్శించుకున్న ఈర్ల రాజు దంపతులు

టైమ్స్ఆఫ్ వార్త-అమీన్పూర్:



ఏడు పాయల శ్రీ నవదుర్గ మాత అమ్మవారిని అమీన్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు-లత దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఏడుపాయల దుర్గామాత ఆలయ ప్రధాన అర్చకులు వారికి సాధారణంగా ఆహ్వానం పలికి పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మా ప్రాంత ప్రజల పైన ఎల్లపుడూ ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందనీ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం..

(మొదటి పేజీ తరువాయి)..

పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలన్నారు. ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కాలిగోటికి రేవంత్ సరిపోడు

(మొదటి పేజీ తరువాయి)..

ఉందామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజును గుర్తు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా దీక్షాదివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ర్యాలీలు, సభలతోపాటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ తదితర సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లో నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అడ్రస్ లేనోడు, ఉద్యమ సమయంలో మనమీదికి తుపాకీ తీసుకువచ్చినోడు.. ఈ రోజు మనల్ని తిడుతున్నాడని సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. హిమాలయాలంతటి సమున్నతుడైన కేసీఆర్ కాలి గోటికి కూడా రేవంత్‌రెడ్డి సరిపోడన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, గురుకులంలో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వం పెట్టే దిక్కుమాలిన బువ్వతిని విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారని విమర్శించారు. ఈపాటి పరిపాలనకు విజయోత్సవాలా అంటూ ఎద్దేవా చేశారు. పోలీసోళ్లు లేకుండా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఊళ్ళకి పోతే ప్రజలు తరిమి కొడతారన్నారు.

## లగచర్ల భూసేకరణ రద్దు


(మొదటి పేజీ తరువాయి)..

కోసం గ్రామసభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కలెక్టర్ సహా ముఖ్య అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని ఆయా గ్రామాల రైతులు ఘేరావ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాడిలో పలువురు అధికారులకు గాయాలయ్యాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ విషయమై వాదోపవాదాలు, పరస్పర ఆరోపణల మధ్య రాష్ట్రవ్యాప్తంగా రాజకీయం వేడెక్కింది.

# పార్టీలో నుంచి వీడిన వారికి పచ్చబొట్టు వేయించాలి

### కాంగ్రెస్ మోసపు మాటలతోనే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది
### రాష్ట్ర ప్రభుత్వంలో చిల్లర వ్యవహారం కొనసాగుతుంది
### దీక్ష దివస్ లో పార్టీ జిల్లా ఇన్చార్జ్ ఫరూక్ హుస్సేన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తమ పార్టీ నుంచి వీడిన నాయకులను కాలితో తన్నడమే వారికి పచ్చబొట్టు వేసి తొలగించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి అరకు హుస్సేన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమం ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఫరూక్ హుస్సేన్ మాట్లాడుతూ గత 2001 నుంచి 2014 వరకు 54 మంది డెలిగేట్స్ అయినా ప్రముఖ నాయకులతో కలిసి తాను కాంగ్రెస్ పార్టీ లోనే కీలక నాయకునిగా పనిచేశానని గుర్తు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్ హయాంలో జరిగిన ఒక కీలక సమావేశంలో తనకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలి, అయితే మంచి హోదా కల్పిస్తానని వైయస్సార్ చెప్పడంతో వెంటనే దాన్ని పక్కనపెట్టి నాకు పదవులు హోదాలు వద్దు కానీ తెలంగాణ రాష్ట్రం కావాలని వాదించి అక్కడి నుంచి ఆయన వైదొలిగినట్లు వివరించారు. అప్పటినుంచి తనపై వైయస్సార్ పగబట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నుంచి రోశయ్య వరకు అందరూ తెలంగాణ ద్రోహిలేనని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ సిద్దిపేటకు చెందిన కెసిఆర్ ఉద్యమస్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన ఒకానించారు.

తాజాగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను వంచిస్తూ మోసపు హామీలను ప్రకటిస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. కేవలం తన సొంత జిల్లాల పై దృష్టి పెడుతున్నారు తప్ప మిగతా జిల్లాలను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ పార్టీలో అంతా నికార్సైన నాయకులే.. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

అంతకుముందు మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉన్న నాయకులు కార్యకర్తలు అంతా నికార్సైన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. ఏడాది పాలనలోనే ప్రజలు తిట్ల పురాణం అందుకున్నారని, రేవంత్ రెడ్డికి మూడింది తెలంగాణలో చిల్లర ప్రభుత్వ తీరు నడుస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ దీక్షతోనే నాడు కేంద్రంలో కదలిక వచ్చిందన్నారు. అప్పుడు తెలంగాణ కాంగ్రెస్ చేతిలో బందీ అయిందని నేడు రేవంత్ రెడ్డి చేతిలో బందీ అయిందని అసహనం వ్యక్తం చేశారు. 11 నెలల్లోనే తెలంగాణను అష్టవ్యస్థం చేశారని, అందుకే ఈ దెబ్బతో 2027లో జెమిలి ఎన్నికల్లో మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీ దేనని ధీమా వ్యక్తం



చేశారు. అంతేకాకుండా అక్రమ కేసులు బనాయిస్తూ అధికారం దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతల కళ్ళు నెత్తికెక్కయన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేకాకుండా దీక్షా దివస్ కర్తా, కర్మ, క్రియ అయిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్, మాజీ జెడ్పి చైర్మన్ విఠలావు, సీనియర్ నాయకులు రామ్ కిషన్ రావు, రాజారాం యాదవ్, అలిమ్, బాజిరెడ్డి జగన్మోహన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# డబ్బు పట్టు.. రిజిస్ట్రేషన్ కొట్టు?

(మొదటి పేజీ తరువాయి)..

హెచ్ఎండిఏ అధికారులతో పాటు మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. ప్లాట్ల ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న భూములు, ప్లాట్లు చెరువులు, కుంటలు నాళాలు శిఖం భూము లు చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లతోపాటు ప్రభుత్వ భూములలో ఉండకూడదని, అటువంటి వాటి ప్లాట్లు, నిర్దేశించిన చద్రపు గజాల భూములను ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుంటే తిరస్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని కార్యాలయాలకు ప్రభుత్వ ఉత్తర్వులు కూడా అందజేసింది. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అత్యధిక ఆదాయం ప్రభుత్వానికి సమకూర్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు భాగ్య నగరానికి చుట్టుపక్కల ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మహబూబ్నగర్, వికారాబాద్ యాదాద్రి భువనగిరి, యాదగిరిగుట్ట రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రభుత్వం భావిస్తుంది. ఈ జిల్లాలలో 75 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ముఖ్యంగా హైదరాబాదులో 11, రంగారెడ్డి జిల్లాలో 31, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 15, మెదక్ జిల్లాలో 13, మహబూబ్నగర్ జిల్లాలో 15 వికారాబాద్ లో 4, మేడ్చల్ మల్కాజ్ గిరి లో 12 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నిత్యం స్థలాల అమ్మకాలు కొనుగోలు జరుగుతుంటాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇదే అదునుగా కొందరు బ్రోకర్లు, ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు నకిలీ ఎల్ ఆర్ ఎస్




ధ్రువీకరణ పత్రాలను సృష్టించి, గజానికి నాకింత.. నీకు ఇంత అన్న చందాన సబ్ రిజిస్ట్రార్లతో బేరసారాలు నిర్వహించుకుంటూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటింలిందని భావించి ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి మెమో నెంబర్. జీ1/1009/2024 తేది.30-04-2024 ద్వారా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు ఎల్ ఆర్ ఎస్ స్కీము ద్వారా జారీ అయిన ధ్రువీకరణ పత్రాలతో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ల వివరాలను ఈనెల 19 వ తేదీ లోపు అందజేయాలని ఆయా జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయినప్పటికీ ఏ ఒక్క సబ్ రిజిస్టర్ ప్రభుత్వ ఆదేశాలకు కనుగుణంగా వివరాలు అందచేసిన దాఖలాలు లేవు. గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఆయా సబ్ రిజిస్ట్రార్ల పరిధిలలో లక్షలాది చదరపు గజాలలో కలిగి ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్ లు బోగస్ ఎల్ఆర్ఎస్ దృవీకరణ పత్రాలతో జరిగినట్లు ఆరోపణలు కోకకొల్లాలు. అంతేగాక హెచ్ఎండిఏ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇరిగేషన్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులు ఎల్ఆర్ఎస్ స్కీమ్‌లో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఎల్ఆర్ఎస్ అర్హత కోసం నివేదికలు సంబంధిత అధికారులకు పంపినట్లు దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. అందినంత దంచుకొని తూతూ మంత్రంగా ప్రభుత్వ నిబంధనలు కనబడడం గా విచారించకుండా ఎల్ఆర్ఎస్ జారీ చేసేందుకు సిఫారసులు చేస్తున్నట్లు తెలిసింది. అంతేగాక గత ఏడు సంవత్సరాల క్రితం నుండి పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలు కలిగియున్నవారికి మున్సిపల్ అధికారులు ఫోన్ల ద్వారా మీరు గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు కాబట్టి మీరు ఇన్ని రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారులతో కుమ్ముక్కై నకిలీ ఎల్ఆర్ఎస్ దృవీకరణ పత్రాలను సృష్టిస్తున్న ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల పై నిఘా వ్యవస్థలతో దాడులు నిర్వహిస్తే అసలు విషయాలు వెలుగు చూస్తార. అంతేగాక ఒక్కొక్క ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ లు ఎలా కోట్ల రూపాయలు సంపాదిస్తూ సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో సోలో సబ్ రిజిస్టర్ గా వ్యవహరిస్తున్నారని కక్షిదారులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అనధికారిక ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల ఆదాయ వనరులులపై ఇన్ కంటాక్స్ అధికారులతో దాడులు నిర్వహిస్తే అసలు స్వరూపం వెలుగు చూస్తుందని పలువురు భావిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బోనాల పండుగ






### ఇల్లందలో కన్నుల పండుగగా ముదిరాజ్ ల బోనాలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



కార్తీక మాసంలో శ్రీ ఎల్లమ్మతల్లి బోనాల పండుగను ముది రాజ్‌లు అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి జరుపుకున్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముదిరాజ్ కుల సభ్యులందరూ కలసి శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కులపెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, కొండ ఉప్పలయ్య, పిట్టల కుమారస్వామి, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి మాట్లాడుతూ.... మా ఊరు ప్రజలు, మా సంఘ సభ్యులు ఆ తల్లి దయ తో చల్లని చూపుల తో అందరం క్షేమంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యే క పూజలు చేశామన్నారు. గత నాలుగు సంవత్సరాల కిందట అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టి, ప్రతి సంవత్సరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు సుభాష్, భీమరాజు, నాగయ్య, కొమురయ్య, భిక్షపతి, బాబు, నాగ రాజు, సుధాకర్, సదానం దం, శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.